ప్రజాశక్తి
మంగళవారం 24 జనవరి 2023 5
శ్రీ సత్యసాయి

ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

కదిరిలో కలకలం..!

◆ యువతిపై ఖాకీల అసభ్య ప్రవర్తన.? ◆ ఫిర్యాదు చేసిన బాధితురాలు

కదిరిలో కలకలం రేగింది. రక్షణగా ఉండాల్సిన పోలీసులే ఓ యువతి పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం చక్కర్లు కొట్టడంతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. కేసుకు సంబంధించి పూర్వాపరాలు తెలుసుకునేందుకు విచారణ చేపట్టారు. కాగ ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇంకా విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని మీడియాకు తెలియజేశారు. రాత్రి సమయంలో తన తల్లికి మాత్రలు తీసుకుని వచ్చేందుకు వెళ్తున్న తనపై ఓ పోలీసు అసభ్యంగా ప్రవర్తించాడంటూ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వార్త మెయిన్‌లో

గృహ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకుందాం

◆ ఉగాది నాటికి పూర్తికావాలి ◆ కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఉగాది నాటికి నిర్ధేశించిన గహ నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ బసంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 174 పిల్లలను ప్రజల నుంచి కలెక్టర్ స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, అధికారులతో మాట్లాడుతూ ఉగాది నాటికి 10,750 నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా నిత్యం లక్ష్యాలను పూర్తి చేయడానికి కషి చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తి కావడానికి, లబ్ధిదారులను అవగాహన కల్పించాలన్నారు. గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన 1,195 పనులకు 1,072 పనులు మంజూరు కాగా, 913 పనులు పూర్తి గ్రౌండింగ్ అయినాయని మిగిలిన 157 పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. ప్రతినెలా పనులపై సమీక్షించాలన్నారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం కింద భూహక్కు పత్రాలు 668 పత్రాలు పంపిణీ జరిగిందన్నారు. మిగతా పనులు త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జిల్లాలో 35 శాతం పనులు జరుగుతున్నాయని కూలీల సంఖ్య మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, గహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళి రెడ్డి, డ్వామా పీడీ రామాంజనేయులు, పిఆర్ఎస్ఈ గోపాల్ రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్ బాషా, డిసిఒ కష్ణనాయక్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డీఈఓ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఎస్సీల భూములను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-కనగానపల్లి

మండల పరిధిలోని ఎస్సీల భూములను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తల కదిరెప్ప మాట్లాడుతూ మండలంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు అధికమయ్యాయన్నారు. కొందరు అగ్రవర్ణాలకు చెందిన వారు దళితుల భూములను దౌర్జన్యంగా తీసుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యంగా వైసిపి అధికారంలోకి ఇచ్చాక భానుగొట, కొండపల్లి రెవెన్యూ భూముల్లో వందల ఎకరా సీలింగ్ భూములను సుజాలన్ కంపెనీ నుంచి దౌర్జన్యంగా మంత్రి ఉషశ్రీచరణ్ లాక్కొందన్నారు. వెంటనే చర్యలు తీసుకుని రైతులకు భూములు దక్కేలా చూడాలని కోరారు.

దుకాణాలను తొలగించాలి

తహశీల్దార్‌కు దాదులూరు కొట్టాలవాసుల వినతి

ప్రజాశక్తి-కనగానపల్లి

నిత్యం రద్దీగా ఉండే దాదులూరు కొట్టాల గ్రామం వద్ద నేషనల్ హైవేకి ఇరువైపులా ప్రమాదాలకు కారణమవుతున్న డీజిల్ విక్రయదారులు ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించాలని దాదులూరు కొట్టాల గ్రామస్తులు తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారికి ఇరువైపులా డీజిల్ కోసం వాహనాలు నిలబడి ఉంచుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆపి ఉన్న లారీల ఢీకొని పలువురు మృతిచెందుతున్నారన్నారు. అంతేగాకుండా చుట్టు పక్కల పొలాల్లో వ్యవసాయ పరికరాలు చోరీకి గురవుతున్నాయన్నారు. కావున దుకాణదారులపై చర్యలు తీసుకుని ఎత్తివేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి బత్తల కదిరెప్ప, శివారెడ్డి, తదితరులు ఉన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దాదులూరు కొట్టాల గ్రామస్తులు

వైభవంగా ఓంకారేశ్వరుని ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండల కేంద్రంలోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మాఘమాస మహోత్సవాల్లో భాగంగా సోమవారం రెండవ రోజు వివిధ, హోమాలు, పూజలు చేశారు. వేదపండితులు బాలాజీశర్మ, గరుడాద్రి సురేష్‌వర్మ, సాయిబార్గవ్‌శర్మ, హరినాథ్‌శర్మతో పాటు ఆలయ అర్చకులు కేశవస్వామితో కలిసి ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ కోటి సుధ దంపతులతో పూజలు చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి కోటి నరేష్, ఉప సర్పంచు కోటి గోపీనాథ్, వైసిపి నాయకులు కోటి సురేష్, ఈడిగ కాశప్పు, నాయకులు, కార్యకర్తలు, శివదీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

ఓంకారేశ్వరస్వామికి పూజలు చేస్తున్న ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ కోటి సుధ

గిరిజనుల భూమి కబ్జాకు యత్నం

◆ భూ దందాకు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలు
◆ కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి
◆ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్
◆ కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

అధికార పార్టీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని గిరిజనుల భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, తక్షణం దీనిని అడ్డుకుని కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ డిమాండ్ చేశారు. గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామం వద్ద ఎరుకుల కులస్తులకు చెందిన భూమిని కబ్జాకు యత్నిస్తున్న ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ఆయన అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఆర్డీవో, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి పెద్ద అధ్యక్షతన జరిగిన ధర్నాలో ముఖ్య అతిథిగా ఇంతియాజ్ పాల్గొని మాట్లాడారు. గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామం సర్వే నెంబర్:99లో ఏడు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఎరుకుల కులానికి చెందిన పేదలు పట్టాలు పొంది తాతల కాలం నుంచి సాగులో ఉన్నారన్నారు. ఇటీవల ఈ భూమిని అక్రమ కొనుగోలు పేరుతో ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. తమ భూములను స్వాధీనం చేసుకోవద్దంటూ గిరిజనులు దాదాపు మూడు నెలల నుంచి అధికారుల వద్ద మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు లేరన్నారు. గిరిజనులకు మద్దతుగా సిపిఎం, ప్రజా సంఘాలు నిలిచాయన్నారు. అధికారులు దీనిపై స్పందించాలని కోరారు. అధికారులు స్పందించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గిరిజనులు వారి సమస్యను అధికారులకు తెలిపేందుకు కలెక్టరేట్లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ బసంత్‌కుమార్ వారి వద్దకొచ్చి సమస్యను తెలుసుకున్నారు. గిరిజనుల భూ సమస్యపై జిల్లా ఉన్నత స్థాయి అధికారితో విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసుల అక్రమ కేసులపై కూడా విచారణకు ఆదేశిస్తున్నట్లు చెప్పారు. అవసరం అనుకుంటే వివాదాస్పద స్థలం వద్ద 144 సెక్షన్ అమలు చేసేలా తహశీల్దార్‌కు ఆదేశాలు ఇస్తామన్నారు. ఇక సోమందేపల్లిలో ఇటీవల మృతిచెందిన పందులకు సంబంధించి వాటి యజమానులకు పరిహారం అందేలా చూస్తామని హామ ఇచ్చారు. కలెక్టర్ హామీతో నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బిరెడ్డి, సిపిఎం నాయకులు పైపల్లి గంగాధర్, బాబా, గౌస్‌లాజం, జానపద కళాకారుల సంఘం జిల్లా నాయకులు నాగరాజు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నాలో కలెక్టర్ బసంత్‌కుమార్‌తో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కెవిపిఎస్ నాయకులు

కాటికాపర్లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ

ప్రజాశక్తి-హిందూపురం

అనాదిగా గ్రామాల్లో కాటి కాపర్లుగా పని చేస్తున్న వారందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటికాపర్లు గ్రామాల్లో తరతరాల నుంచి ఎవరు మృతి చెందినా వారి శవాలను గుంతలు తీసి, పూడ్చి సేవలను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం వీరిని గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి, వీరికి అవసరమైన గుర్తింపు కార్డులు, ఏకరూప దుస్తులతో పాటు సేఫ్టీ డ్రెస్, గ్లౌజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మధు, కాటికాపర్ల సంఘం అధ్యక్షులు సూగూరు గోపాలప్ప, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు నారాయణప్ప, రామాంజి, నరసింహప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయంపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీనబాబు

ప్రజాశక్తి-హిందూపురం

న్యాయస్థానాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఉచిత న్యాయ సహాయంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లాన్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి జి.దీనబాబు సూచించారు. సోమవారం స్థానిక సబ్‌జైలను దీనబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌జైల్లో ఉంటున్న ఖైదీలు, వారి వివరాలను జైలర్ చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వార్షికాదాయం రూ.3లక్షలలోపు ఉన్న బిసి, ఒసి వర్గాలకు కూడా ఉచిత న్యాయ సహకారం అందిస్తామన్నారు. అనంతరం ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు.. ఎప్పటి నుంచి జైలులో ఉంటున్నారు... న్యాయవాదులు ఉన్నారా.. లేదా.. అన్న విషయాలను ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్య సదుపాయం, ఆహార నాణ్యత, మంచినీరు, పరిశుభ్రత అంశాలను నేరుగా ఖైదీలతోనే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పార్వతి, నవేరా, లోక్‌అదాలత్ శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి జి. దీనబాబు

డ్రైవర్ల అప్రమత్తతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

డ్రైవర్ల అప్రమత్తతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని బ్రేక్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్, వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం, ట్రాఫిక్ సిఐ వహీద్‌బాషా తెలిపారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 2020-21లో 4.12లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే 9.54 లక్షల మంది క్షతగాత్రులు, 1.53 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ప్రమాదాలకు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడమే ప్రధాన కారణమన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని. కార్లలో వెళ్లేవారు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అలాగే కొంతమంది ఓవర్ స్పీడ్‌తో వాహనాల డ్రైవింగ్ చేస్తూ చివరికి కంట్రోల్ చేయలేక ఎదుటి వాహనాన్ని ఢీకొని ప్రమాదాలకు కారణమవుతుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూ టౌన్ ఎస్ఐలు మహమ్మద్ రఫీ, శేషగిరి, ట్రాఫిక్ ఎఎస్ఐ పురుషోత్తం గౌడ్, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

హిందూపురం : వాహనాదారులు వాహనాలను నడిపే సమయంలో రోడ్డు ప్రమదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంవిఐ రమణ సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం రూరల్ మండలంలో ఉన్న బిట్ ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. కారు నడిపే వారు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. దీంతోపాటు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సాధ్యం అవుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారని, దీనివల్ల ఎక్కువగా ప్రమదాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు అధికారులు

హిందూపురంలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ రమణ

'స్పందన'ను నిర్లక్ష్యం చేయొద్దు..

ప్రజాశక్తి బత్తలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయొద్దని తహశీల్దార్ యుగేశ్వరీదేవి సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందన సమస్యలు, పరిష్కారంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ సీరియస్‌గా ఉందన్నారు. ఏ శాఖ అధికారి అయినా నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఏయే శాఖల అధికారులకు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాయి మనోహర్, ఎపిఒ ఆదెప్పు, ఎపిఎం సుదర్శన్ రాజు, ఇంజినీర్ రమణయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరలక్ష్మి, ఎఒ ఓబిరెడ్డి, వైద్యాధికారి గురునాథరెడ్డి, ట్రాన్స్ కో ఎఇ శివయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన మార్కెట్‌లో చిరు వ్యాపారులకు ప్రాధాన్యత

ధర్మవరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

నూతనంగా నిర్మిస్తున్న ఆధునిక కాయగూరల మార్కెట్‌లో చిరు వ్యాపారులకే అధిక ప్రాధాన్యత కల్పించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన కాయగూరల మార్కెట్‌లో త్వరితగతిన పనులు పూర్తి చేసి వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మార్కెట్ సముదాయంలో గతంలో గదులను గుడ్‌విల్ పద్ధతిలో కేటాయించేవారన్నారు. అయితే చిరు వ్యాపారులకు చేయూతనందించేందుకు నూతనంగా నిర్మించిన 36 షెడ్లను ఈనెల 25వ తేదీన ఉదయం 11గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్లను అద్దెకు తీసుకునేందుకు ఆసక్తి ఉన్న చిరు వ్యాపారులు రూ.10వేలు డీడీని మున్సిపల్ కమిషనర్ పేరిట తీసుకుని రూ.75వేలు విలువజేసే సాల్వెన్సీని పొంది వేలంపాటలో పాల్గొనాలన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేదిస్తూ జీవో నంబర్ 75 జారీ చేసిన నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఫ్లెక్సీల తయారీదారులు జనవరి 26వ తేదీలోగా వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ సామగ్రిని తీసివేయాలన్నారు. కేవలం పర్యావరణానికి హాని కల్గించని క్లాత్ ఫ్లెక్సీలను మాత్రమే అనుమతించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాలను గౌరవించి పర్యావరణానికి హాని కల్గించే ప్లాస్టిక్ ఫ్లెక్సీలను వాడకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూధన్‌రెడ్డి, ఆర్ఒ ఆనంద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం పెంచాలి

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న

ప్రజాశక్తి-బత్తలపల్లి

బత్తలపల్లి మండలం మీదుగా జరుగుతున్న హైవే, బైపాస్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక కార్యాలయం ముందు తహశీల్దార్ యుగేశ్వరిదేవికి రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తలపల్లి మండలం రాఘవంపల్లి నుంచి గంటాపురం వరకు బైపాస్ రోడ్డుకు, బత్తలపల్లి నుంచి ముదిగుబ్బ వరకు జాతీయ రహదారి విస్తరణకు అధికారులు భూసేకరణ చేపట్టారన్నారు. ఈ ప్రాంతంలో ఒక ఎకరా రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు మార్కెట్ విలువ ఉందన్నారు. కానీ ప్రభుత్వం ఎకరాకు కేవలం రూ.30లక్షలు ఇస్తామని అధికారులు అంటున్నారన్నారు. దీంతో రైతులు భూములను ఇచ్చేందుకు సుముఖంగా లేరన్నారు. కావున ప్రభుత్వం రైతులకు రూ.కోటి ప్రకారం నష్టపరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తర్వాత ఎంపిడిఒ గాయి మనోబార్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కమిటీ నాయకులు జెవి.నాయుడు, జె.రామచంద్ర. మండల కార్యదర్శి పోతలయ్య, రైతులు నాగభూషణ, అయ్యస్వామి, కృష్ణయ్య, ఈశ్వరయ్య, జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న

పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

ఓబులదేవర చెరువు: మండల పరిధిలోని ఇనుగులూరు పంచాయతీలోని రామిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో పోలప్ప అందజేశారు. విద్యార్థులు కూర్చోవడానికి బండలు కూడా లేవన్నారు. భోజనం చేసే చోట కూడా బండలు లేవన్నారు. సమస్యను ఎంఇఒ దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవటం లేదని విమర్శించారు. అధికారులు స్పందించి పాఠశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, జనార్ధన, రాజమ్మ, అంజినమ్మ, గోపాల్, ఈశ్వరప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

పుట్టపర్తి రూరల్ : జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే స్పందనలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలువురి ఫిర్యాదులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ కెవి. రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డీఎస్పీ ఉమ మహేశ్వర రెడ్డి, సిఐ రవీంద్ర రెడ్డి, టెక్నికల్ ఆర్ఎస్ఐ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ పొడిగింపుపై హర్షం

గోరంట్ల : ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో 10 ఏళ్ళు పొడిగించడంపై ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోరంట్ల జెడ్పీటీసీ జయరాం నాయక్ హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను మరో 10 ఏళ్లు పొడిగించడం హర్షనీయమన్నారు. దీని వల్ల రాష్ట్రంలో దళిత గిరిజనుల అభివృద్ధి జరుగుతుందన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

గాండ్లపెంట : మండలంలోని మునగలవారిపల్లి కోటర్స్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆకాలనీకి చెందిన మహిళలు కోరుతున్నారు. తమ కాలనీలో 40 కుటుంబాలు ఉన్నాయన్నారు. దాదాపు 8 నెలల నుంచి తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని వాపోయారు. నీరు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. బోరు మోటర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవటంతో సమస్య నెలకొందన్నారు. సర్పంచి నిర్లక్ష్య వైఖరి వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉన్న చేతిపంపులో కూడా అరకొర నీరు వస్తున్నాయని వాపోయారు. దీంతో తాగునీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

గాండ్ల పెంట : మండల పరిధిలోని చామలగొంది పంచాయతీలోని రెడ్డివారి పల్లి ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, అంగన్వాడి టీచర్ సరస్వతి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రామ్మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌పిఆర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి, ఎన్ఎస్ఎస్ అధికారిణి పార్వతి, అధ్యాపకులు దేవిశెట్టి రామన్న, సరస్వతి, రవి నాయక్, రామన్న, నందిని, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద నేతాజి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంజిఎం మైదానం, బాలాజీ సర్కిల్‌లో ఎఐడివైఒ ఆధ్వర్యంలో నేతాజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పెనుకొండ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్ధసారథి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

రొద్దం : పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, రామకృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

పింఛను ఇప్పించండి సారూ...

సోమందేపల్లి : మండల పరిధిలోని వెలగమాకులపల్లి తండాకు చెందిన లక్ష్మీ బాయి అనే మహిళ తనకు వితంతు పింఛను ఇప్పించాలని కోరారు. ఈ మేరకు ఆమె సోమవారం స్థానిక తహశీల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా లక్ష్మీబాయి మాట్లాడతుఉా తనకు 75 సంవత్సరాల వయస్సు ఉందన్నారు. గతంలో నా భర్తకు పింఛను వచ్చేదన్నారు. తన భర్త చనిపోయిన తర్వాత వితంతు పింఛను తనకు ఇప్పించాలని సంవత్సరం కాలంగా దరఖాస్తు చేస్తూనే ఉన్నానన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధురాలు

నిబంధనలకు విరుద్ధంగా టోల్‌గేట్ నిర్వహణ

వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - లేపాక్షి

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న మండలంలోని చోళ సముద్రం దగ్గర హైవే పై ఉన్న టోల్ గేట్‌ను మూసివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ టోల్ గేట్ లో మరుగు దొడ్లు, నీటి సౌకర్యం లేవన్నారు. మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. టోల్ గేట్ నిబంధనలు ప్రకారం అంబులెన్స్, త్రోయింగ్ వాహనం లేదన్నారు. అగ్నిమాపకానికి సంబంధించి కూడా అనుమతి లేదన్నారు. ప్రథమ చికిత్స చేయడానికి కూడా ఎలాంటి పరికరాలు లేవన్నారు. అయితే ప్రజలతో మాత్రం టోల్ గేట్ రుసుం వసూలు చేస్తున్నారని విమర్శించారు. కనీస వసతులు కల్పించేంత వరకు టోల్ గేట్ మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మినారాయణ, క్రిష్ణ మూర్తి, లారీ డ్రైవరు శ్రీనివాసులు, గణేష్, రామచంద్ర, గంగాధరప్ప, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో లాభాలు

ప్రజాశక్తి - గుడిబండ

చిరుధాన్యాల సాగుతో రైతులకు అధిక దిగుబడితోపాటు మంచి లాభాలు వస్తాయని జిల్లా వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు రమణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మోరుబాగల్ గ్రామంలో సోమవారం అంతర్జాతీయ చిరుధాన్యాల 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సనావుల్లా, విద్యావతి, మడకశిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సంవత్సరంలో 250 ఎకరాల్లో క్లస్టర్ స్థాయి ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. పంట విత్తిన దగ్గర నుండి కోత వరకు చేపట్టవలసిన వ్యవసాయ పనులపై సాంకేతిక సలహా సూచనలు ఇస్తున్నామన్నారు. చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వల్లకలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. చిరుధాన్యాలు సాగు చేయడం వల్ల అధిక దిగుబడులతోపాటు మార్కెట్ ధర స్థిరంగా ఉంటుందని కాబట్టి చిరుధాన్యాల సాగు మంచి లాభదాయకమని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి తిమ్మప్ప, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ జయరామప్ప, జిల్లా వ్యవసాయ సహాయ మండలి సభ్యులు హనుమంత రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వడ్డెగెరప్ప, సభ్యులు రాజశేఖర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, స్థానిక సర్పంచి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి 9 గంటల విద్యుత్ సరఫరా

'ప్రజాశక్తి ' వార్తకు స్పందన

ప్రజాశక్తి గుడిబండ

ఇక నుంచి వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో ఎఇ విశ్వనాథ్ తెలిపారు. విద్యుత్ కో(వె)తలు శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఈసందర్భగా ఎఇ విశ్వనాథ్ మండల వ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న లైన్‌మెన్లతో విద్యుత్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో రైతులకు 6 గంటలు మాత్రమే విద్యుత్తును సరఫరా చేస్తుండే వారమని ఇకనుంచి 9 గంటల పాటు విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు. సోమవారం నుంచి తొమ్మిది గంటలపాటు రైతులకు విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈసందర్భంగా ఎఇ తెలిపారు. దీంతో మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా స్థాయి కరాటే పోటీల్లో కదిరి విద్యార్థుల ప్రతిభ

కదిరి టౌన్ : హిందూపురం ఎం.జి.ఎం స్కూల్ ఆవరణంలో అనంతపురం, శ్రీ సత్యసాయి ఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీల్లో కదిరి విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు కరాటే మాస్టర్ షాకీర్ తెలిపారు. అండర్ 14,19 విభాగంలో 13 మంది పాల్గొనగా ఐదుగురు బంగారు, ముగ్గురు వెండి, ఇద్దరు కాంస్య పతకాలు సాధించారు. పోటీల్లో పాల్గొన్న ఐదుగురు విద్యార్థులు ఈ నెల 29 వ తేదీన ఒంగోలు లో జరిగే రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించినట్లు కరాటే మాస్టర్ తెలిపారు.

ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన పాలకమండలి చైర్మన్‌గా డి. భాస్కర్ రెడ్డి, పాలకమండలి సభ్యులుగా పి సూర్యనారాయణ, ఎస్ జానకమ్మ, పి అంజనమ్మ, ఎం అరుణమ్మ, ఎస్. ఉమాదేవి, జి. గోవిందరెడ్డి, ఎక్స్‌ఆఫిషియో మెంబర్ గా కె.ఆంజనేయదాస్ చేత ఆలయ కార్యనిర్వాహణాధికారి రామాంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి పంచరత్నమ్మ, ఎంపిటీసీ సుమియా, రఫీ, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ప్రారంభం

మండల కేంద్రంలోని బిఎస్ అమీర్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌ను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల ఘంగం మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, పాత్రికేయులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ అనితా విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీవో శకుంతల, ఏవో భారతి, ఏపీఎం రమణమ్మ, సర్పంచులు సంఘం మండల అధ్యక్షులు దాసరిశ్రీనాథ్ రెడ్డి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, పాత్రికేయులు శ్రీనివాసులు, రమణ, ఆంజనేయులు, శ్రీనివాసులు, విజయ్ కుమార్ రెడ్డి, సిద్దు, ఆంజనేయులు, కృష్ణమూర్తి, మహేశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, లతీఫ్, షబ్బీర్, షాకీర్, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న రైతులకు ఇచ్చే నష్టపరిహారం పెంచాలని ధర్మవరం శాసనసభ్యుడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం నియోజకవర్గ ప్రజలతో కలిసి కలెక్టరేట్ వద్ద కలెక్టర్ బసంత్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఎన్ హెచ్ 42 రహదారి కోసం ఆ రెండు మండలాలలోని రైతులు సారవంతమైన భూములు కోల్పోతున్నారని, నష్టపరిహారం పెంచి ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

మసీదు నిర్మాణానికి విరాళం

తనకల్లు : మండల పరిధిలోని ఉస్తినపల్లిలో చేపట్టిన మసీదు నిర్మాణానికి కొర్తికోట గ్రామపంచాయతీ మాజీ సర్పంచి, టిడిపి నాయకులు ఎస్కే మస్తాన్ వలి విరాళం అందజేశారు. తనవంతు సాయంగా రెండు లక్షల రూపాయలను గ్రామ పెద్దలకు అందించారు. దీంతో ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసి విభాగంలో విద్యనభ్యసించిన మహమ్మద్ ముస్కాన్ బాను జాతీయ స్థాయిలో మంచి మార్కులు సాధించి, మొదటి స్థానం దక్కించుకోవడం అభినంద నీయమని కళాశాల ప్రిన్సిపల్ హరీష్‌బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహమ్మద్ ముస్కాన్ బానుకు జ్ఞాపికను అందించిసన్మానించారు. ఈ సందర్భంగా ముస్కాన్ తల్లిదండ్రులు యాస్మిన్, రహంతుల్లా మాట్లాడుతు తన కుమార్తె చిన్న తనం నుంచి చదువులో బాగా రాణించందన్నారు. తమ కుమార్తెకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి శ్రీనివాసులు, విబిఎస్ఆర్ఎల్ శర్మ, సుమతి, రాజశేఖర్, ఫరూక్, సత్య కీర్తి, పాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

అత్యాచారయత్నం కేసులో నిందితుడు అరెస్టు

రొద్దం : మండలంలోని శేషాపురం గ్రామంలో ఆరేళ్ల బాలికపై అత్యాచార యత్నం చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు చక్కెర రెడ్డిని సోమవారం అరెస్టు చేసి పెనుగొండ కోర్టులో హాజరుపరిచామన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

రొద్దం : మండలంలోని కొగిర వద్ద ఉన్న ఎస్టేట్ వద్ద విద్యుత్ షాక్‌తో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు... మండలంలోని కొగిర సమీపంలో ఉన్న నాగరాజు ఎస్టేట్‌లో బలరాం (27) అనే యువకుడు పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్టేట్ వద్ద ఉన్న విద్యుత్ తీగలను ప్రమాదవశాత్తు తగిలిన బలరాం షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చేపలవేటకెళ్లి వృద్ధుడు మృతి

రొద్దం : చేపల వేటకు వెళ్లిన వృద్ధుడు చేపల వలలో చిక్కుకుని నీట మునిగి మృతిచెందిన సంఘటన మండలంలోని గోనిమేకలపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి నారాయణప్ప (65) సోమవారం ఉదయం చేపలకోసం చెరువు వద్దకు వెళ్లాడు. ఈ సందర్భంగా చెరువులోకి దిగిన ఆయన చేపల వలలో చిక్కుకొని నీటిలో మునిగిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన తోటి చేపలు పట్టేవారు గ్రామస్తులకు తెలిపారు. దీంతో కొందరు గ్రామస్తులు నీటిలో దిగి దాదాపు రెండు గంటల సేపు వెతికి నారాయణప్ప మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాట జూదరులు అరెస్టు

చిలమత్తూరు : మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామపంచాయతీ తిమ్మారెడ్డిపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా వారి వద్దనున్న 7,100 రూపాయల నగదు,4 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

మృతునికి నివాళి

బుక్కపట్నం : మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త ఆదినారాయణ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సోమవారం ఆదినారాయణ మతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, జంగం వెంకట్రాముడు, నారాయణస్వామి, ఈశ్వరయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

తనకల్లు : మండలంలోని పలువురు బాధితులకు వైసిపి సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి తనవంతుగా ఆర్థికసాయం అందజేశారు. కొక్కంటి క్రాస్‌కు చెందిన వైసిపి కార్యకర్త కుళ్లాయప్ప ప్రమాద వశాత్తూ గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండడంతో అతనిని పరామర్శించారు. టి. సదుంకు చెందిన వైసిపి కార్యకర్త దస్తగిరి ప్రమాద వశాత్తూ గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండడంతో అతనిని పరామర్శించారు. ఎర్ర చెరువు పల్లి కి చెందిన సుగుణమ్మ క్యాన్సర్ తో బాధపడుతుండడంతో ఆమెను పరామర్శించి తనవంతుగా రూ. 10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బత్తల హరి ప్రసాద్ , మాజీ ఎంపిపి లక్ష్మినారాయణమ్మ, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం నిర్మూలనకు తక్షణ చర్యలు

పరిగి : మండలంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలనకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ఫ్లెక్సీల మీద నిషేధం విధించబడినదన్నారు. ఇది ఈనెల 26 నుంచి అమలు లోనికి రానున్నదన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి

పెనుకొండ : నగర పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డ్ ఇస్లాపురంలో శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బైలాంజనేయులు, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, వెంకటరాముడు, నాగరాజు, ప్రసాద్, శ్రీరాములు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా డీఎడ్ పరీక్షలు

బుక్కపట్నం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా శిక్షణ సంస్థలో డిఎడ్ మొదటి సంవత్సరం తెలుగు సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. ఈ పరీక్షకు 90 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 84 మంది హాజరు అయ్యారని చెప్పారు. ఈ పరీక్షలు ఈనెల 30వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. అడిషనల్ డైరెక్టర్ నాగరాజు పరీక్షల తీరును తనిఖీ చేశారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

హిందూపురం : పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాల గ్రంథాలయానికి వాసవి క్లబ్ తరపున రూ.35వేలు విలువ చేసే 421 పాఠ్యపుస్తకాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ బైసాని రాంప్రసాద్, ప్రిన్సిపల్ నాగేంద్ర వాసవీక్లబ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు దాసా సందేష్, అంతర్జాతీయ డైరెక్టర్ కట్టా అమర్, అంతర్జాతీయ కోఆర్డినేటర్ దాసా గంగాధర్, సరస్వతీ పతకం చైర్మన్‌కట్టా నాగార్జున, మాజీ అధ్యక్షులు టిజి. సుబ్రమణ్యం, అధ్యక్షులు కెఎన్. సూర్యనారాయణ, కార్యదర్శి బాలాజీ, కోశాధికారి శశికుమార్, క్లబ్ ఉపాధ్యక్షులు సుంకు శ్రీనివాసులు, సివి. ప్రశాంత్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో లేపాక్షి విద్యార్థి ప్రతిభ

కొత్తచెరువు : రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో లేపాక్షిలోని శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే నవోదయ పాఠశాలలో చదువుతున్న కొత్తచెరువుకు చెందిన విద్యార్థి ప్రతిభ కనపర్చాడు. కొత్తచెరువుకు చెందిన పనసబోట్ల హరికృష్ణ, శ్రావణి దంపతుల కుమారుడు జ్ఞానేశ్వర్ లాంగ్ జంప్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించాడు. నవోదయలో ఇంటర్మీడియట్ చదువుతున్న జ్ఞానేశ్వర్ శ్రీకాకుళంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి లాంగ్‌జంప్ పోటీలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

పెనుకొండలో పాదయాత్ర పోస్టర్లు విడుద చేస్తున్న బికె, తదితరులు

కదిరి టౌన్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం పట్టణంలోని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 27న యువగళం పేరుతో ప్రారంభమయ్యే మహా పాదయాత్రకు యువకులు నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, కార్మికులు అండగా నిలబడి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గంగయ్య నాయుడు, ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆహ్మద్ అలీ, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కె.పి.సల్మాన్ ఖాన్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, హిందూపురం పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని జానకంపల్లి గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోటిఎన్ఎస్ఎఫ్ పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి సుధాకర్, తెలుగు యువత సురేందర్ రెడ్డి, విజయ్, టైలర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చ ఏయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ,నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దనకుంట ఈరన్న వేర్వేరు కార్యక్రమాల్లో కోరారు. ఈసందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొత్తచెరువు : మండలంలోని మైలేపల్లి కరుణా వృద్ధాశ్రమంలో టిడిపి నాయకులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, అనంతపురం టీడీపీ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న, దళవాయి పెదమారెప్ప కలిసి 50మందికి దుప్పట్లు, పళ్లపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జరిపిటి కృష్ణమూర్తి, కళ్యాణదుర్గం నాయకులు నాగరాజు, అనంతపురం నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు దలవాయి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : నారా లోకేష్ యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రకు సంబంధించిన పోస్టర్లను రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి సవితమ్మ సోమవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆమె పట్టణంలోని తన కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం పాదయాత్ర పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, చంద్రమౌళి, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, సోమందేపల్లి డివి ఆంజనేయులు,గుట్టూరు సూర్యనారాయణ, ఎస్సీ సెల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఈసందర్భంగా మండలంలోని తురకలాపట్నం గ్రామంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామగోపాల్, ప్రశాంత్, శ్రీనివాసులు, నరసింహమూర్తి, హరికృష్ణ, నాగేంద్ర, చక్రి, అనిల్, నారాయణ, లక్ష్మీపతి, కాంతప్ప, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కంబాలపల్లి గ్రామంలో సర్పంచ్ మంజు ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

పుట్టపర్తి అర్బన్ : ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి విజయం ఖాయమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్ జన్మదినం సందర్భంగా సోమవారం ప్రశాంతి గ్రామ్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, గూడూరు ఓబులేసు, ఊరు వాకిలి సురేష్, సాలక్క గారి శ్రీనివాసులు, గజ్జల వెంకట రాముడు, అంబులెన్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతుకును సిఎం జగన్ నొక్కేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి విమర్శించారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి జగన్ జీవో నెంబర్ ఒకటిని తీసుకువచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో పింఛన్లను తొలగించారనిపేద ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా కొనసాగుతుందన్నారు. కందుకూరు ఘటనలో వైసీపీ కుట్ర కోణం దాగి ఉందని ఆరోపించారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా స్వేచ్ఛగా 3,648కిలోమీటర్లు, 341రోజులు పాదయాత్ర చేస్తే చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయి భద్రతను కల్పించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రొద్దం నరసింహులు, చిన్న వెంకట రాముడు, కేశవయ్య, చిన్నప్పయ్య, కురుబ కృష్ణమూర్తి, సిద్ధయ్య, సిద్ధలింగప్ప, పాలడుగు చంద్ర, పోతిరెడ్డి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేద్దాం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రను విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పిలుపునిచ్చారు. యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని సోమవారం పట్టణంలోని ఆలయంలో పూజలు నిర్వహించారు. దర్గా, చర్చి వద్ద ప్రార్థనలు చేశారు. లోకేష్ జన్మదినం సందర్భంగా 40 కేజీల కేక్‌కు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు సిద్ధయ్య, సిద్ధలింగప్ప, లక్ష్మి రెడ్డి, టౌన్ కన్వీనర్ రవి శంకర్,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

O.S NO. 253 / 2020

-Vs-

SCHEDULE :

The House bearing D.no.41/359 ground and 1st floor situated within the Municipal limits of Kothapeta, Kurnool.

Bounded as follows:

East : House of Bharathi Bai,

West : Road Roots,

North : House of Padma Bai,

South : House of Fathima Bee,

Measurements :

East to West : 48 feet, North to South : 111/2 feet.